మెగా స్టార్ జన్మదినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్స వేడుకలు సందర్భంగా ఆగష్టు 15 నుంచి 22 వరకూ నిర్వహిస్తున్న వారోత్సవాల పోస్టర్ ను శ్రీకాకుళంలోని శ్రీ ఫంక్షన్ హాల్ లో శనివారం అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆవిష్కరించారు. శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా ఫ్యామిలీ అభిమానుల సమక్షంలో వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఆగష్టు 15 నుంచి 22 వరకూ వారం రోజుల పాటు జరిగే సేవా కార్యక్రమాల షెడ్యూల్ ను పోస్టర్ రూపంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ వారోత్సవాలలో భాగంగా ఆగష్టు 15న మొక్కలు నాటే కార్యక్రమం, 16న నేత్రదానంపై అవగాహన ,ఉచిత కంటి పరీక్షలు ,17న మెగా డ్యాన్స్ పోటీలు,18న మెగా రక్తధాన శిబిరం,19న అన్నప్రసాద వితరణ,20న ప్రభుత్వ ఆసుపత్రిలో రోట్టెలు,పండ్లు పంపిణీ, 21న ఆలయాలలో ప్రత్యేక పూజలు, ప్రభుత్వ డిగ్రి కళాశాలలో అవయవదానంపై అవగాహన సదస్సు 22న స్టాలిన్ సినిమా రీ రిలీజ్ సంభరాలు, థియేటర్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చిరంజీవి యువత నాయకుడు వైశ్యరాజు మోహన్, ఈవెంట్స్ ఆర్గనైజర్ సాయిబాబా, రామ్ చరణ్ యువ శక్తి జిల్లా అధ్యక్షులు మజ్జి గౌతమ్, ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు పుక్కళ్ళ నవీన్, కెల్ల గిరి, జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు చంటి, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, జిల్లా వరుణ్ తేజ అభిమాన సంఘ అధ్యక్షుడు శీర రాజు, మెగా ఫ్యామిలీ అభిమానులు బాబా, అబ్బాస్, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

17న మెగా డ్యాన్స్ పోటీలు

మెగా స్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల ఆగష్టు 15 నుంచి 22 వరకూ కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా 17న మెగా డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో మెగా డ్యాన్స్ పోటీలకి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గా సి.హెచ్.సాయిబాబా వ్యవహరించనున్నారు. శ్రీకాకుళం నగరంలోని శ్రీ ఫంక్షన్ హాల్ వేదికగా ఈ పోటీలు జరుగనుండగా మెగా అభిమానులు అంతా కూడా పాల్గొని విజయవంతం చేయాలని శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత ప్రతినిధులు కోరారు.

నాయకత్వ లక్షణాలు కల్గి ఉండాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విద్యార్థులు విద్యార్థి దశ నుండి అందరితో కలివిడిగా ఉంటూ, చదువు పై శ్రద్ధతో పాటు ఆసక్తి కల్గిన రంగాల్లో రాణిస్తూ నాయకత్వ లక్షణాలను కల్గి ఉండాలని పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథం అన్నారు. శుక్రవారం స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో విద్యార్థుల నాయకత్వ బాధ్యత స్వీకార వేడుక (ఇన్వెస్టిచర్ సెర్మనీ)ను పాఠశాల ప్రిన్సిపల్ కన్నంనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమాజంలో నేటి తరం విద్యార్థుల ప్రభావం చాలా ఉంటుందని, సమాజంలో మార్పులు తీసుకురావల్సిన బాధ్యతను సమర్ధంగా నెరవేర్చేలా విద్యార్థులు ఉండాలని హెడ్ కానిస్టేబుల్ అన్నారు. విద్యా సంస్థల ఛైర్మన్ ఎం. ఎస్. మణి మాట్లాడుతు విద్యార్థి నాయకుల చిత్తశుద్ధి అంకాత భావం, నిబద్ధత అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ పద్మజ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : గత పాలక పక్షం నిర్ణయాలతో రైతులు కాని వరే ఎక్కువగా లబ్ధిపొందారని , ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం దిశగా అడుగులు వేస్తే రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. స్థానిక ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. పి. ఏ.సి.ఎస్ అధ్యక్షునిగా నియమితులైన పెదిని బాబ్జీ ప్రమాణ స్వీకారం చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా నూతన కార్యవర్గాన్ని కోరారు. ఎరువులు కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రైతులకు తోడుగా ఉండాలన్నారు. గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో అవగహణ కల్పించి వారికి అందాల్సిన ఇన్సూరెన్స్ తదిరతాల కోసం కృషి చేయాల్సిన బాధ్యత ఉందని, వారి అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తన దృష్టికి తీసుకు వస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పి.ఏ.సి.ఎస్ అధ్యక్షునితో పాటు డైరెక్టర్లుగా గిన్ని బలరాజు (టీడీపీ), బాసి భారతి (జనసేన)లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు, తెలుగుదేశం పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పత్రి తవిటయ్య, లోపింటి పద్మనాభం, కొండా శంకర్, నందికి జాని, బత్తిన క్రిష్ణయ్య, సాడి సహదేవ్, సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ఎల్. పాపారావు, డి.సి.సి. బ్యాంక్ మేనేజర్ అనిత పండా, సి.ఈ.ఓ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం లోపిస్తే ఉపేక్షించేది లేదు.. జాయింట్ కలెక్టర్

విశాలాంధ-జలుమూరు: గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు బాగా జరగాలని ఏ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలపై అశ్రద్ధ చూపిన ఉపేక్షించేది లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. శనివారం మండల కేంద్రం జలుమూరు, కరవంజ గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించారు. మండల కేంద్రం జలుమూరులో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా ర్యాలీలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఈ ర్యాలీని నిర్వహించారు. . ప్రభుత్వ అందిస్తున్న కార్యక్రమాలు జరుగుతున్నాయా లేదా అని కూడా తెలుసుకున్నారు. విద్యా విధానంపై ప్రిన్సిపాల్ ఆర్ శివకుమార్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో సహా జాయింట్ కలెక్టర్ స్వయంగా భోజనం చేశారు. ఆయనతోపాటు తాసిల్దార్ జన్ని రామారావు, ఎంపీడీవో కే అప్పలనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో పి ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఆర్ శివకుమార్, సర్పంచ్ జుత్తు నేతాజీ, మండల విద్యాశా ఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ప్రసాదరావు, మండల శాఖ అధికారులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: శనివారం పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు కార్యాలయంలో ఇటీవలే విడుదలైన నీట్, త్రిబుల్ ఐటీలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శాలువాలు వేసి సత్కరించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్యసాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరన్నారు. ఇష్టంగా చదివితేనే విద్యార్థులకు విజయవకాశాలు దక్కుతాయని విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులుగా నిలవాలన్నారు. విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించి, ప్రతిభావంతులుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యాయఅవార్డు గ్రహీత సారి పిల్లి రామరాజు మాస్టర్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

ఎఫ్ పి ఓ మహిళల పనితీరు బాగుంది- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-హిరమండలం: మండలంలోని గులుమూరు పంచాయతీలోని శాస్తులుపేట గ్రామంలో ఉన్న చిన్నయ్య ఆదివాసీ వికాస సంఘం, నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేయబడిన ఎఫ్ పి ఓ లను శనివారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సందర్శించారు. చిన్నయ్య ఆదివాసీ వికాస్ సంఘం ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో 5 ఎఫ్ పి ఓ లను హిరమండలం, కొత్తూరు, ఎల్ ఎన్ పేట, సారవకోట, పాతపట్నం, మెలియపుట్టి ప్రాంతాలలో ఏర్పాటు చేసి న రైతులకు వ్యవసాయ శాఖ సహకారంతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నాణ్యమైనవి అందించటంతో పాటు వాల్యూ ఎడిషన్ చేయటం, స్టోరేజ్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి రైతులకు మద్దత్తు ధర కల్పించటం చేస్తున్నారు. అనంతరం ఎఫ్ పి ఓ ద్వారా నిర్వహిస్తున్న జ్యూట్ బాగ్ తయారీ యూనిట్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ హస్త కలలు నేర్చుకుని స్థానికంగా పర్యావరణ హితం గురించి ప్లాస్టిక్ నివారణ కోసం, జ్యూట్ బ్యాగ్స్ ని ప్రోత్సహిస్తూ స్వయం ఉపాధి కల్పించటం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. అలాగే జీడీ పండు తో సోడా హెల్త్ డ్రింక్ తయారు చేయటం కూడా ఒక ఇన్నోవేటివ్ కార్యక్రమం అని దీని ద్వారా కూడా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని అన్నారు. సి ఏ వి ఎస్ కార్యక్రమాలు మహిళలకు, యువతకు స్థానికంగా ఉపాధి కల్పిస్తున్నారని పడాల. భూదేవి ని అభినందించారు. భవిష్యత్ లో ఏ సహకారం కావాలన్న అందిస్తామని అన్నారు. వీటికి శ్రీకాకుళం జిల్లా కేంద్రం లో మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. అనంతరం కే వి కే వారి టి ఎస్ పీ పథకం లో భాగంగా 100శాతం సబ్సిడీతో స్వర్ణ రకం వరి విత్తనాలు రైతులకు అందించారు. మన్యదీపిక ఆధ్వర్యంలో ఐ ఎం ఆర్, ఐ ఏ ఆర్ ఎస్ విజయనగరం వారి సహకారంతో ఏర్పాటుచేయబోతున్న నూతన చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ని పరిశీలించారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడి ఎం, రమేష్ కృష్ణ, వ్యవసాయ శాఖ ఏ డి రాజగోపాల్, డి పీ ఓ, అధికారులు, స్థానిక సర్పంచ్ ఎస్ కోటి ఎఫ్ పి ఓ సీఈఓ లు నరేంద్ర, తులసి, రాంబాబు, కైలాష్, డైరెక్టర్ జన్ని మొఖలింగం, సరోజిని, రైతులు మహిళలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం : కూన



విశాలాంధ్ర-ఆమదాలవలస: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడు తుందని పియుసి ఛైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో 15వ వార్డు పాతినవారివీధి, మోనింగి వారివీధిలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారు లు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తు న్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకా లను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజ లందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావ డంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి పింఛన్ పెంపుదల, ఉచిత మూడు గ్యాస్ సిలిండర్, పట్టణ ప్రాంతాల్లో చెత్త పన్ను రద్దు చేయడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించడం, మెగా డీఎస్సీ, వంటార మహిళలకు పింఛన్, తల్లికి వందనం, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణకు ప్రాధాన్యత తో పాటు మరి కొద్దిరోజుల్లో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సివల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, బోయిన సునీత, కూన ఆంజనేయులు, ఎన్ని శ్రీదేవి, నాగళ్ళ మురళీధర్, పాతిన రమణమూర్తి, కూన రాము, కూన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం శిలగాం పంచాయితీ గుజ్జుపుట్టిగ గ్రామానికి చెందిన మురపాల దుర్గారావు గత కొద్ది రోజులగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కవిటి మండల వైకాపా అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధి కడియాల. ప్రకాష్ శనివారం ఆయన్ని పరామర్శించి రూ.11 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కొర్రాయి. గోపాల్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధితో కుటుంబాలకు ఆసరా

విశాలాంధ్ర-కవిటి: ముఖ్యమంత్రి సహాయనిధితో పలు కుటుంబాలకు ఆసరా దక్కుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం. అశోక్ అన్నారు. ఈ మేరకు రామయ్యపుట్టిగ తన క్యాంపు కార్యాల యంలో సహ లాలపుట్టిగ గ్రామానికి చెందిన యర్ర సావిత్రికి రూ. 2.53 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధిని అందజే శారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యర్ర బాసు ప్రధాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు యర్ర దుర్యోధన ఆ గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ పర్యావరణానికి హాని

విశాలాంధ్ర-కవిటి: ప్లాస్టిక్ వస్తువుల వాడకం పర్యావణానికి తీవ్ర హాని చేస్తుందని ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి, ఇతర పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో జె.పాపారావు, అధ్యాపకులు జి. విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి. శ్రీనుబాబు, కె. కరుణశ్రీ,డి.రమేష్, ఎల్.ఆనంద్, బి. అంజన, జనార్ధనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల ఎమ్మెల్యే స్వగృహానికి మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-రణస్థలం: విశాలాంధ్ర శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఎచ్చెర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు స్వగృహానికి విచ్చే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయ కులు, కార్యకర్తలను పేరు పేరున పరిచయం చేసారు. మంత్రి రవీంద్ర వారందరితో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పనితీరు పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు చాలా సంతోషం గా ఉన్నారని, నియోజకవర్గం అభివృద్ధి కి ఆయన చిత్తశుద్ధి గా పనిచేస్తున్నారని మంత్రి కితాబ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల స్పందన ఎలా ఉందనే అంశాన్ని నేతలతో చర్చించి, అమలు పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం నాయకులతో కలిసి అల్పాహారం స్వీకరించారు.

సమస్యల రహిత పాలన అందిస్తా :మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: సమస్య రహిత పాలననం దిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం మండలం నిమ్మడలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన వినతలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడుతూ ఏ వినతి పత్రాన్ని విస్మరించనని అందరి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎవరు ఆందోళన చెందవద్దని, శాఖల వారీగా అన్ని సమస్యలను పరిష్కారం చూస్తామన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి రాజకీయాలకతీతంగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని సమస్యలకు అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. గ్రామస్థాయిలో వ్యవసాయం, సాగునీరు వంటి అంశాలపై ఆరా తీశారు. కాలువలు మరమ్మతులు చేపడుతూ ఉండడం వలన నీరు మందకుడిగా సాగుతుందని పలువురు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పనులు పూర్తి చేసి తైలాండ్ కు నీరందే విధంగా చర్యలు చేపడతానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో గ్రామాల ఆర్థిక వృద్ధి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-హిరమండలం: పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చేయడం ద్వారా సమీప గ్రామాల అభివృద్ధి, గ్రామీణ కుటుంబాలకు ఆదాయం పెరగడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శనివారం లోకొండ పంచాయతీ పరిధిలోని పూలకొండ, గుడియాపా డు, వంశధార రిజర్వాయర్, ఉద్దానం తాగునీటి ప్రాజెక్ట్ పరిసరాలను ఆయన పరిశీలించారు. స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పడాల భూదేవి, డాక్టర్ పొతురాజు శ్రీధర్‌ల సారధ్యంలో కలెక్టర్ పూలకొండ ప్రాంతాన్ని పర్యాటక స్థలంగా మార్చే అవకాశం ఉందా అనే దానిపై సవివరంగా పరిశీలించారు. నీటి వనరులు, సుందరమైన ప్రకృతి దృశ్యాలు, పర్యాటకులను ఆకర్షించే ప్రదేశాలను ఎలా అభివృద్ధి చేయాలో అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. శ్రీముఖలింగం, శ్రీకూర్మ, వంశధార రిజర్వాయర్ వంటి ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ పర్యటనలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, తహసీల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో కాళీ ప్రసాద్, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం సాయిలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు, మహిళా సంఘ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ మోసాలు ప్రజలకు వివరించాలి

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడా ది పాలనలో చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు వివరిం చాల్సిన అవసరం ప్రతీ వైసిపి కార్యకర్తపైన ఉందని మాజీ మం త్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు అన్నారు.శనివారం వైసిపి పట్టణ అధ్యక్షుడు శిష్టుగోపి అధ్యక్షతన స్థానిక కీర్తన ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ మెసం గ్యారంటీ వినత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మట్టి, ఇసు క తరలించే వాహనాలకు కూడా స్టిక్కర్లు విక్రయించి బహిరంగ దోపిడికి పాలతున్నారన్నారు. సారా మీద పది రూపాయలు టాక్స్ విధించిన వారు తన కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. కేంద్రీయ విద్యాలయం మంజూరు కాకుండానే మాటలు కోటలు దాటాయన్నారు. కెటిరోడ్ విస్తరణ, డిగ్రీ కళాశాల, ఇంటింటి శుద్ధజలాలు తెచ్చిన ఘనత మనదేనన్నారు. ఈ సమావేశంలో హనుమంతు వెంకటరావు, మీసాల సురేష్ బాబు, బోర బుజ్జి, పి.హరి, పి.వి.సతీష్, దుర్గాశంకర్పండా, బోర చంద్రకళ, గుజ్జు జోగారావు, పైల చిట్టి, ఉంగ సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం అని మాజీ సర్పంచ్లు దుంపల నరసింహమూర్తి, పూజారి శైలజ అన్నారు. శనివారం మండలం హరిచంద్ర పరం గ్రామంలో సుపరి పాలన - తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజెప్పారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టి అభివృద్ధి చేపట్టకపోగా అధోగతి పాలు చేసిందని వారు దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని వారు వివరించారు. ఇంకా హామీలన్నీ పూర్తిస్థాయిలో నెరవేర్చడంతో పాటు, గ్రామాల అభివృద్ధి, సంక్షేమం సమపాలలో నడిపిస్తుందన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలు ఏవీ ఆగిపోవని హితువు పలికారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, ఐదేళ్లపాటు తట్టెడి మట్టి వేయక రోడ్లన్నీ భ్రష్టు పెట్టి పోయాయని, వాటిని ఇప్పుడు మళ్లీ పునర్నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గడిచిన ఐదేళ్లు అభివృద్ధిని గాలికి వదిలేసి ఇప్పుడు సహకరించడం పోయి కల్లబొల్లి కబుర్లతో ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్న వైసీపీ నేతలను తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హనుమంత అప్పలరాజు, మాజీ ఉప సర్పంచ పూడి గజపతిరావు, లింగుబేరి రామప్పడు, డోకి గౌరీ, డోకి వీరభద్ర స్వామి (నన్నాజీ) తదితరులు పాల్గొన్నారు.

మూడు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలానికి సంబంధించి మూడు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధిని ఎమ్మెల్యే బెందాళం అశోక్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. అనారోగ్య సమస్యలతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బెందాళం మనోహర్ కుటుంబానికి లక్షా 16వేల రూపాయలు, బాలక కల్పన కుటుంబానికి 86వేల రూపాయలు, ధనుంజయం కుటుంబానికి లక్షా 16వేల రూపాయలు కంచిలి మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు సమక్షంలో అందజేశారు. ఈ నిధులు మంజూ రుకు మాదిన రామారావు, ఎమ్మెల్యే అశోక్ కృషి చేశారు. వారికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

చిట్టిబాబు కుటుంబానికి శిరీష, శివాజీ పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, మాజీ సర్పంచ్ దేవు చిట్టిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ శనివారం ఉదయం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. స్వాతంత్ర సమరయోధుడు, సర్దార్ లచ్చన్న హయాం నుంచి లచ్చన్నతో పాటు అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ గౌతు కుటుంబంతో సత్సంబంధాలు కలిగి తెలుగుదేశం పార్టీ సభ్యునిగా దశాబ్దాలుగా సేవలందిస్తున్న దేవు చిట్టిబాబు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన లేని లోటు ఎనలేనిదని పేర్కొన్నారు. వారితో పాటు టీడీపీ నేతలు చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, పాల్గొన్నారు.

పల్లె నిద్రలో ఎస్సై లోవరాజు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట ఎస్సై లోవరాజు శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ మండలం జింకి భద్ర గ్రామాన్ని ఎంపిక చేసుకుని ముందుగా అక్కడ స్థానికు లతో స్నేహపూర్వకంగా ముఖాముఖి మాట్లాడారు. గ్రామంలో పరిస్థితులు, శాంతిభద్రతలు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యార్థులకు ఉన్నతమైన చదువులు, భవిష్యత్తు లక్ష్యాలను గూర్చి వివరించారు. గ్రామంలో ఎల్లవేళలా సామరస్య పూర్వకమైన వాతావరణం ఉండాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట

విశాలాంధ్ర-సోంపేట: పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సోంపేట సీఐ మంగరాజు, స్థానిక మేజర్ పంచాయతీ ఈఓ శాంతకుమారి పేర్కొన్నారు. శనివారం పట్టణం లోని పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు పలు చోట్ల ఎస్ఎఎస్ఎ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన, చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ప్రభావం చూపే పరిసరాలను ఎల్లవేళ్లలా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఉప్పలాంలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-సోంపేట: ఉప్పలాం గ్రామంలో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర హాజరయ్యారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ప్రతిపక్ష వైసీపీపై విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జీరోకు రావడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఆ పార్టీ నాయకులంతా అక్రమాలు, అవినీతి కేసుల్లో జైలులో ఊచలు లెక్కిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాల్లోను అభివృద్ధి దిశలో పయనిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వంపై నిరంతరం బురద జల్లుతూ రాద్ధాంతం చేయడమే వైసీపీ లక్ష్యం తప్ప రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వారికి పట్టదని దుయ్యబట్టారు.

హామీలన్నీ అమలు చేస్తాం:

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇప్పటికే అనేక హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపేది లేదని అన్నారు. ఆగష్టు 15 నుంచి మిల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తామని అన్నారు. . అంతకు ముందు ఎమ్మెల్యే బెందాళం అశోక్, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దు కుమార్, ఎఎంసి చైర్మన్ మద్దిల నాగేశ్వరరావు విజయలక్ష్మి మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్‌లతో కలిసి పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పట్ల మంచి సానుకూల ధృక్పదంతో ఉందని రాబోవు రోజుల్లో మరింత సంక్షేమాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఢిల్లీ యాదవ్, ఉప్పలాం గ్రామస్తులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొనగా ఎకువూరు నుంచి బట్టిగళ్లూరు వరకు సుమారు 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారికి మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే అశోక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తురకశాసనాం జంక్షన్ వద్ద మత్స్యకార తీర గ్రామాల వరకు బైక్ ర్యాలీలో మంత్రిని తోడ్కుని వెళ్లడం అందరినీ ఆకట్టుకుంది.

మాదకద్రవ్యాల జోలికి ప్రజలు వెళ్లరాదు .: ఎస్సై సింహాచలం

విశాలాంధ్ర సంతబొమ్మాళి. మాదకద్రవ్యాల జోలికి యువతతో పాటు, ప్రజలు వెళ్లరాదని సంతబొమ్మాళి మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వై. సింహాచలం అన్నారు. శనివారం రాత్రి సంతబొమ్మాళి మండలం శివరాంపురం గ్రామంలో పోలీసు సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి, మత్తుమందులు, డ్రగ్స్ వంటివి రవాణా జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే శక్తి యాప్ స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేసి, రిజిస్టర్ కావాలని అవగాహన కలిగించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ నుంచి నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ప్రయాణాలు చేసేటప్పుడు రహదారి భద్రత నియమాలు తూచా తప్పకుండా పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. పోలీసు సిబ్బంది మురళి, నెహ్రూ యొవ కేంద్రం వాలంటీర్ మధు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు దువ్వాడ పరామర్శ

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం పెదంచల గ్రామానికి చెందిన తలగాన మార్కండేయలు కుమార్తె తలగాన లేపాక్షి అగ్రికల్చర్ బీఎస్ఈ నైరాలో చదువుతోంది.విద్యార్థిని ఇటీవల జ్వరంతో మృతి చెందడం చాలా దురదృష్టకరమని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ అన్నారు.ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే శనివారం పెదంచలలో గల వారి కుటుంబ సభ్యులను దువ్వాడ శ్రీధర్ (బాబా) పరామర్శించారు.లేపాక్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన సం తాపాన్ని.. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే మందస మండలం మకరజోల గ్రామం లో మజ్జి పున్నయ్య తల్లి మజ్జి లక్ష్మీదేవి శివైక్యం చెందా రు.విషయం తెలుసు కున్న దువ్వాడ శ్రీధర్ మకరజోలలో గల వారి కుటుంబ సభ్యులను కలి సి పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆ కుటుంబానికి దువ్వాడ శ్రీధర్ తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.పరామర్శ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు,మాజీ జెడ్పీటీసీ వరిశ.హరిప్ర సాద్,గొర్లె వేణు, మరడ. భాస్కరరెడ్డి, డబ్బీరునాగ భూషణరావు,కూన.హేమాచ లం,ప్ర సాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం అందించడమే కూటమి ధ్యేయం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి: ప్రజలకు సమాంతర అభివృద్ధి, సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 60,00 లక్షల అంచనాతో ప్రహరీ గోడ నిర్మాణంకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు ప్రహరీ గోడ నిర్మాణం, ఫుట్ పాత్ అంశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ నిర్మాణం త్వరత్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రహదారులపై పశువులు సంచారం ఇకనుండి ఉండకూడదని, రహదారిలో ఒక్క గోవు కనిపించిన సహించేది లేదని పంచాయతీ ఈవో కు హెచ్చరించారు. రహదారులపై ఉన్న గోవులను ఇతర గోషాలలకు పంపించాలని సూచించారు. అలాగే రహదారులకు సంబంధించి పనులను పూర్తి కావాలని, త్వరలోనే తమ బిల్లులు కూడా కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం వివిధ కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర పాదయాత్ర ర్యాలీలో మంత్రి డిగ్రీ కళాశాల నుండి శ్రీనివాస నగర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో రహదారిపై నిల్వ ఉన్న మురికి నీటిని పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు రహదారులపై నీరు నిల్వ ఉండకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టాక్సీ స్టాండ్ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు.

– శ్రీనివాసనగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు...

సూపర్ పాలన ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రకు శ్రీనివాస్ నగర్ టిడిపి పట్టణ అధ్యక్షులు అభిలాష్ (నాని) మరియు టిడిపి నాయకులు తీన్మార్, టపాసులతో ఘనంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను స్వాగతించారు. ముందుగా మంత్రి అచ్చెన్న స్వచ్ఛ్ ఆంధ్ర ం స్వర్ణాంధ్ర లో భాగంగా శ్రీనివాస నగర్ సమీపంలో ఉన్న చెత్తను తొలగించి, పరిశుభ్రం చేశారు. సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆశలను వామ్మో చేయకుండా కూటమి ప్రభుత్వం సూపరీ పాలన అందిస్తున్నామని అన్నారు. అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం, పింఛనీలు పెంపు, మహాశక్తి దీపం కింద ఏడాదిలో మూడు సిలిండర్లు పథకం అమలు చేశామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమల్లోకి రానందన్నారు. ప్రభుత్వం ఏడాది కాలములో అమలు చేసిన పథకాలు అభివృద్ధికి చెందిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పంట పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థను చిన్న భిన్నంగా చేసిందని, ఏ గ్రామంలో ఏ వీధిలో కూడా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా గాలికి వదిలేసారని ప్రజల సమస్యల గురించి పట్టించుకోలేదని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టెక్కలి నియోజకవర్గానికి ఉన్న ప్రతి గ్రామానికి సిసి రహదారులు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి పనులను త్వరత్వరగా పూర్తిచేసి చూపిస్తున్నామని అన్నారు. అనంతరం శ్రీనివాస నగర్‌లో పూర్తయిన రోడ్డు పనులను పరిశీలించారు. కూటమి ప్రభుత్వము లో ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సూపర్ పాలన నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి, ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందమ్మ, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పంచాయితీ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పచ్చదనాన్ని కాపాడుకుందాం : ఎంఈవో, ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-నందిగాం: ప్రతి ఒక్కరం మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకొని పచ్చదనాన్ని కాపాడుకుందామని ఎంఈవో2 చిన్నారావు పేర్కొన్నారు. మండలం పెద్దతామ రాపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు హైమావతి ఆధ్వర్యంలో శనివారం జరిగిన 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలక శంకరరావు, దుర్యోధన రావు, వనిత విద్యార్థులు పాల్గొన్నారు.

సలాన ఢిల్లేశ్వరరావు అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-నందిగాం: మండలం దిమ్మిడిజోల గ్రామానికి చెందిన సలాన ఢిల్లేశ్వరరావు ఈ నెల 12 నుంచి కనిపించడం లేదని ఆయన కుమారుడు తిరుపతిరావు శనివారం ఫిర్యాదు చేశారని దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ చిన్నారావు పేర్కొన్నారు. ఢిల్లేశ్వరరావు శ్రీకాకుళంలో తన మనవడు గాయత్రీ కళాశాలలో చదువుచున్నాడని అక్కడకు వెళ్తానని ఇంటి వద్ద నుంచి బయలుదేరి ఇంత వరకు ఇంటికి రాలేదని ఆయన తెలిపారు.

సీనియర్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జగతి పంచాయితీ పరిధిలో గల చిన్నమెలియాపుట్టుగ గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త యర్ర శ్యామ్ మృతి పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆ గ్రామానికి వెళ్లిన కవిటి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు, ఎంపీటీసీ పూడి నీలాచలం, జగతి వైస్ సర్పంచ్ బోసు సహాలాలపుట్టుగ సర్పంచ్ ప్రతినిధి రవి, ఎంపీటీసీ ప్రతినిధి మురళి తదితరులు యర్ర శ్యామ్ కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, నాయకులు ఆయన మృతి పార్టీకి తీరని లోటుగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కూటమి అరాచక పాలనపై విస్తృత ప్రచారం నిర్వహిద్దాం

డాక్టర్ చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: అధికారం చేపట్టిన నాటి నుంచి కూటమి నాయకులు అరాచక పాలన సృష్టిస్తున్నారని దానిపై గ్రామాల్లో విస్తృతస్థాయి ప్రచారాన్ని నిర్వహించాలని నియోజ కవర్గ కన్వీనర్ డాక్టర్ చింత రవికుమార్ అన్నారు. శనివారం సాయంత్రం నిర్వహించిన బాబు సూరి కి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యకర్తలు ప్రతిపక్ష పార్టీగా ఎన్నో ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొంటున్న ప్రతి కార్యకర్తకు ఆర్థికంగా బలోపేతం చేయటమే వైసీపీ లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విశృతస్థాయిలో ప్రచారం చేసే విధంగా వైసీపీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని రూపొందించారని దాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా వివరిద్దామని తెలిపారు. ఒక సిలిండర్ ఇచ్చి పథకాలు అందించామని చంద్రబాబు చెప్పడం హా స్యాస్పదమన్నారు. ఇదేమిటి అని ప్రశ్నించిన వారి నాలుక మంద మన్నారు. ఓటమి ఎన్ని దురాగతాలు చేసిన వైసిపి వారు ఎదుర్కొని పార్టీకి ఎన్నిదన్నుగా ఉన్నారని ఈ విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. 40 శాతం ఓట్లు సంపాదించి తెలుగుదేశం పార్టీ కంటే వైసిపి ఎక్కువ ఓట్లు సాధిం చిన పార్టీగా రాష్ట్రంలో ఉందన్నారు. వైసీపీ పార్టీలో క్షేత్రస్థాయి కమిటీ నుంచి రాష్ట్రస్థాయి కమిటీ వరకు 18 లక్షల మంది ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాన్ని పూర్తిచేసి బలమైన క్యాడర్ ఉన్న పార్టీగా వైసీపీ ఉంటుందని రానున్న 2.0 లో కార్యకర్తలదె అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి వైఎ స్సార్సీపీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ఆముదాల వలసలో సమన్వయంతో నిర్వహించి రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉందామని అందుకు మీ అందరి సహ కారం కావాలని కోరారు. ముందుగా పార్టీ మండల స్థాయి కమిటీలు సభ్యులను సత్కరించారు. పార్టీ కార్యక్రమంలో తమ్మినేని శ్రీరామ్ మూర్తి, బెండి గోవిందరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, సురవరపు నాగేశ్వరరావు, గోవిందరావు, గురుగుబెల్లి శ్రీని వాసరావు, ఎన్ని రామచంద్ర రావు, కూటికుప్పల సన్యాసిరావు, సర్పంచ్లు ఎంపీటీసీలు మాజీ కౌన్సి లర్లు వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

ఫోటో: సమావేశంలో మాట్లాడుతున్న చింతాడ రవికుమార్:

పేకాటలో పట్టుబడిన 5 గురుకి జైలు శిక్ష : ఎస్సై హరికృష్ణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల, జిల్లా పరిషత్ ఎదురుగా కామేశ్వరి కళ్యాణమండపం వెనుక వైపు ఉన్న బోను గోవింద గోల్డ్ గోపి అను వాని ఇంటి ముందు బహిరంగ ప్రదేశంలో కోతముక్క జూదం (పేకాట) ఆడుతున్నారని తే. 18.07.2025ది న రాత్రి 08.00 గంటలకు, టాస్క్ ఫోర్స్ పోలీసులు,శ్రీకాకుళం 1వ పట్టణ పోలీసు స్టేషన్, ఎస్ఐకు రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి రైడ్ చేయగా, 5 మంది వ్యక్తులు1) బోను గోవింద ఏ గోల్డ్ గోపి, 2) బలగ ప్రసాద్, 3) షేక్ కభీర్ ఆలీ, 4) మచ్చ మోహన కృష్ణ, 5) మొకర రాజ శేఖర్ అను వార్లు పేకాట ఆడుతూ ఉండగా పట్టుబడగా, వారి వద్ద నుండి రూ. 46,970/-, సెల్ ఫోన్లు - 05 సీజ్ చేసి, పలు కేసులు నమోదు చేసారు.వారి గత చరిత్రను పరిశీలించగా వీరు పై గతంలో పలు కేసుల్లో నిందుతులుఅని పోలీస్ లు తెలిపారు., తదుపరి వారిని శ్రీకాకుళం స్పెషల్ జుడీష్యల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, శ్రీ. శివరామకృష్ణ వారి ఎదుట తే.19.07.2025దిన హాజరు పరుచగా, వారు 30 దినములు జైలు శిక్ష విధించినందున, వారి ఉత్తర్వుల మేరకు జిల్లా జైలుకు తరలించడమైనది.

సీనియర్ అసిస్టెంట్‌కు పదోన్నతి

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న కిలారి నారాయణరావుకు పరిపాలనాధికారిగా పదోన్నతి కల్పిస్తూ జడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనకు కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయానికి ఏవోగా నియమిస్తూ బదిలీ చేశారు.

హిరమండలం పీ హెచ్ సి ని సందర్శించిన డి ఎం అండ్ హెచ్ వో

విశాలాంధ్ర-హిరమండలం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ అనిత హిరమండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిశనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖా ధికారి అనిత ఓపీ (ఔట్ పేషెంట్) రిజిస్టర్లు, ఉద్యోగుల హాజరు పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించారు. పీహెచ్‌సీలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, జ్వర సర్వే నివేదిక, నమోదైన జ్వరాల కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ ప్రసవాలను మెరుగుపరచడానికి ఆమె పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ మొత్తం పనితీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం, డీఎంహెచ్‌వో డాక్టర్ అనిత స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పీహెచ్‌సీ ప్రాంగణం లో మొక్కలను నాటారు. వైద్యా ధికారులు డా. ఫరూక్ హుస్సేన్, డా. పీ సంతోష్ కుమార్, సి హెచ్ వో రామారావు, హెచ్ వి రోజా రమణి, హెచ్ ఎస్ తిరుపతిరావు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్యాంపస్‌లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ క్యాంపస్-2లో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీలోని అన్ని విభాగాల వద్ద పిచ్చి మొక్కలను, చెత్తాచెదారంను తొలగించారు. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, రెక్టార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. అనూరాధ, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

పలాసలో 'తర్లా తగువు' స్పూఫ్ ఫిలిం టీజర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలాస: తర్లకోట బాయ్స్ క్రియేషన్ నిర్వహణ సారధ్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 15వ వార్డులో శనివారం ప్రకాష్ .కె నిర్మాతగా పలాసలో 'తర్లా తగువు' షార్ట్ ఫిలిం టీజర్ను ఏ.పీ. తెలుగు ఫిలిం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. కుమార్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సామాజిక సమకాలిన పరిస్థితులపై క్రైమ్, థ్రిల్లర్, సస్పెన్స్, తో పాటు తల్లిదండ్రులకు తెలియకుండా చెడు వ్యసనాలు ఆకర్షితులై నిండు నూరేళ్ల భవిష్యత్తును పాడు చేసుకునీ జీవితాంతం బాధపడే యదార్థ ఘటన ఈ షార్ట్ ఫిలిం సారాంశం అని అన్నారు. ఈ షార్ట్ ఫిలిం కు దర్శకులుగా సంతోష్ కుమార్, డి.ఓ.పి.గా విజయ్ , ఎడిటర్ గా రాజు, పింటూ ,హీరో వెంకటగిరి, విలన్ సోమేశ్వరరావు, వ్యవహరించుతున్నారని ఆయన తెలిపారు.

వైసిపి కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం వైఎస్ఆర్సిపి కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చింత రవికుమార్ నేతృత్వంలో మండల పార్టీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ప్రమాణ స్వీకారం తర్వాత సభ్యులందరూ అభినందిం చారు.బొడ్డేపల్లి రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షు లు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, సురవరపు నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, గోవిందరావు, చిన్నారావు, సర్పంచ్ లు ఎంపీ టీసీలు అభిమానులు ఎన్ని రామచం ద్రరావుని సన్మానించిన వారిలో ఉన్నారు.

కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర-కవిటి: కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యనందిస్తున్నామని హెచ్ఎం వీరభద్రరావు అన్నారు. షైనింగ్ స్టార్ బాలక నేతాజీ బిఎస్ఎన్ఎల్ ఏఈ వారి ఆర్థిక సహాయంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డైరీలు అందజేయడం జరిగిందని, ఈ డైరీలో ఉపాధ్యాయులు ఇచ్చే హోమ్వర్క్ నోటు చేసుకుని, దాన్నీ ఇంటి వద్ద చేసి తల్లిదండ్రులు సంతకం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ డైరీలను విద్యార్థులందరికీ అందజేశారు.దీని ద్వారా విద్యార్థుల చదువు తీరుతెన్నలు తల్లిదండ్రులు గమనిస్తారని అన్నారు. దీనికి సహాయపడిన సైనింగ్ స్టార్స్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, ప్రసాద్, శ్రీనివాస్, జోత్స్న,వైకుంఠరావు, వెంకటరావు, మన్మథరావు, విద్యార్థులు పాల్గొన్నారు

రైతులు నవధాన్యాలు పద్ధతిని అనుసరించాలి : ఏపిఎం గోవింద్

విశాలాంధ్ర-కవిటి: రైతులు నవధాన్యాలు పద్ధతిని అనుసరించాలని ఏపిఎం గోవింద్ ఎఫ్ పి ఓ సంఘ సభ్యులకు సూచించారు. ఈ మేరకు కవిటిలో రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో కొబ్బరి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని ప్రకృతి వ్యవసాయ సాగు పై మెలకువలు వివరించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణం ప్రకారం విపరీతమైన ఎండలకి భూమి తాకిడికి గురవుతుంది కావున 365 రోజులు భూమిని కప్పి ఉంచే ప్రక్రియలో భాగంగా పీఎండిఎస్ (నవధాన్యాలు) పద్ధతిని అనుసరించాలని తెలియజేశారు. సాధారణంగా వరి పంట అనేది అక్టోబర్ నెలలో వచ్చినటువంటి వివిధ రకాల విపత్తుల వలన ఎదుర్కోవలసి వస్తుంది వీటిని అన్నిటినీ అదిరిమించడానికి ఒకే ఒక పద్ధతి ప్రకృతి వ్యవసాయం ఈ ప్రకృతి వ్యవసాయంలో ప్రకృతిలో సేకరించిన వనరులను వాడుకొని నీమాస్త్రం,జిల్లేడు కషాయం తూటికాడ కషాయం ఆవు నుంచి సేకరించిన ఆవు పేడ,మూత్రం,పిండి బెల్లం వాటిను ఉపయోగించి ఘన,ద్రవ జీవామృతం తయారుచేసి ప్రకృతిగా వ్యవసాయం చేయడమే లక్ష్యంగా మార్చుకోవాలని రైతులకి వివరించారు.అలాగే వరి వంటలో ముందస్తు చర్యగా బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకుని అలానే కొసలు తుంచి నారు శుద్ధి చేసుకుని కాలిబాటలు, లైన్ షోయింగ్ చేపించి ఎల్లో ప్లేట్స్, పక్షిస్తావు రాలు, లింగాకర్షణ బుట్టలు వాడుకోవాలని, రక్షక పంటలుగా కంది, బంతి, ఆముదం గట్ల పైన పెట్టుకోవాలని సూచించారు. చివరిగా తక్కువ స్థలంలో ఎక్కువ పంటలు వేసి అధిక దిగుబడును తీసుకోవడమే ఏటీఎం మోడల్ అనే పద్ధతిని అనుసరించాలని రైతులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ సభ్యులు, రైతులు ఏపీ సీఎం అఫ్, ఐ సి ఆర్ పి సిబ్బంది స్వాతి, సంతోషి, జయ పాల్గొన్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారెంటీపై వైసిపి విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-కవిటి: బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మూడో దశ కార్యక్రమానికి ఏర్పాట్లులో భాగంగా ఆదివారం కవిటి మండల కేంద్రం లోని అగ్నికుల క్షత్రియ సంఘ భవనంలో మండల వైసీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైసీపీ అధ్యక్షులు కడియాల ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు శని వారం కవిటిలో పార్టీ కార్యకర్తల తో కలిసి విలేకరులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ? అనే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మూడో దశ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో నిర్వహించేందుకు వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నా రు. మండలంలోని అన్ని గ్రామ పం చాయతీలో గల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పం చులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్య కర్తలు ఉదయం 9 గంటలకు తప్పకుండా హాజరు కావాలని ఆ యన కోరుతూ ప్రకటనను విడు దల చేశారు. గ్రామాల్లో ప్రజలకు కూటమి ప్రభుత్వ మోసాన్ని వివరించేందుకు ఈ కార్యక్రమం ప్రాధాన్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పీఎం తిలక్, పూడి నీలాచలం, కర్రి గోపయ్య యుగంధర్, ఎస్పి నారాయణ స్వామి నీలయ్య, అశోక్, జయరామ్, బోస్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



నగరంపల్లి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అనంతరం విద్యార్థులచే, ఉపాధ్యాయులు ర్యాలీ చేసారు. పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు టి.హేమరావు ఆధ్వర్యంలో జరగగా, పిఎంసీ చైర్మన్ బి. లక్ష్మిపతి, ఉపాధ్యాయ సిబ్బంది రమణ, ఎర్రన్న, సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, నిర్మల, గజేంద్ర రావు, కాళిదాసు, గౌరీ నాయుడు, అప్పలరామయ్య, ఇంద్రసేన రావు, చంద్రశేఖర్, ఉత్తరకుమారి, ఉమారావు, యామిని, శ్రీదేవి, నారాయణ, విశ్వనాథం, సుజాత, నాంచారమ్మ, చిన్నారావు, సంజీవరాణి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం- ప్రకృతిని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర-హిరమండలం: మనమంతా ప్లాస్టిక్ వాడకం తగ్గించుకొని ప్రకృతిని పరిరక్షంచుకుం దా మని ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్, తహసీల్దా ర్ ఎన్ హనుమంత్ రావు లు ప్రజలు కు కోరారు. శనివారం హిరమండలం ఏబి రహదారిపై హిర మండలం ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రభుత్వజూనియర్ కళాశాల హిరమండలం విద్యార్థులు అధ్యాపకులు తో స్వచ్ ఆంధ్ర స్వచ్ఛ హిరమండలం అనే కార్యక్రమం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తహసీల్దార్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ లేని గ్రామంగా హిరమండలం మేజర్ పంచాయతీ ని తీర్చి దిద్దుదామని పిలుపు నిచ్చారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచు కొందామని అపరి శుభ్రత నివారించి వ్యాధులను నిరోధి ద్దామని ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఈఓ పీ ఆర్ డి దుంపల గోవిందరావు, హిర మం డలం పంచాయతీ ఈఓ మూల భాస్కర్ రావు, జీజె కళాశాల ప్రిన్సిపాల్ కే అప్పలరాం అధ్యా పకులు ఏ బుచ్చుబ్బాయ్, హెచ్ఎం టి కేశవ రావు ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

మండల టీడీపీ నూతన అధ్యక్షుడు సురేష్‌కు అభినందనలు

విశాలాంధ్ర-లావేరు:త లావేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ముప్పిడి సురేష్‌ను తాళ్ల వలసలో ఉన్న తన నివాసం లో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజావు రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్ కు దుశ్శాలువ తో రాము ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో రావాడ జీవన్ కుమార్, పలు వురు నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర-హిరమండలం,పాతపట్నం: శనివారం పాత పట్నం నియోజకవర్గ కేంద్రంపాతపట్నం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నుండి ఆల్ ఆంధ్ర రోడ్డు కూడలి వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాతపట్నం నియోజకవర్గ శా సన సభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందారావు మాట్లాడుతూ పరి సరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని, పరిసరాలనుపరి శుభ్రంగా ఉంచుకోవడం మన అందరూ బాధ్యతని, అందరూ బాధ్య తగా స్వర్ణాంధ్ర సచ్ఛాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. 'స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్' నినా దంతో జరుగుతున్న ఈ ఉద్యమం మన పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు టీడీపీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అపిటోరియా ఫార్మాలో స్వర్ణ ఆంధ్ర

విశాలాంధ్ర-రణస్థలం: అపిటోరియా ఫార్మాలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ మండలంలో పైడి భీమవరం పర్యావరణ పరిరక్షణ మరియు కార్మిక భద్రత పట్ల తమ కట్టుబాటును మరోసారి చాటుకుంటూ, అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ 4వ యూనిట్ లో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫ్యాక్టరీల విభాగ డైరెక్టర్ డి. చంద్రశేఖర్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథులతో పాటు జాయింట్ డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ జె. శివ శంకర్ రెడ్డి, ఫ్యాక్టరీ మేనేజర్ ఎస్. మదన్ కుమార్ మరియు ఈహెచ్ఎస్ హెడ్ ఈ. సంపత్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, మరి యు పిల్లల కోసం ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పర్యా వరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని వారందరికీ తెలియజేశారు. ఈ సంద ర్భంగా భద్రతా పోటీలు కూడా నిర్వహించబడ్డాయి. వాటిలో ఉద్యోగులు, కార్మికులు మరియు పిల్లలు ఉత్సా హంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వా రా అపిటోరియా ఫార్మా తన పర్యావరణ బాధ్యత మరియు కార్మిక భద్రతా కట్టుబాటును చాటిచెప్పింది.

సభ్యులు తీసుకున్న రుణాలు గ్రౌండ్ చేయాలి

డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్వయం సహాయక సంఘ సభ్యులు తీసుకున్నటువంటి రుణాలతో తప్పని సరిగా యూనిట్లు గ్రౌండ్ చేయాలని, దాని ద్వారా వారి కుటుంబం యొక్క ఆదాయం పెరు గుతూ, జీవన ప్రమాణాలు స్థాయి పెంచుకోవా లని సెర్ప్ డీఆర్డీఏ పీడీ పి. కిరణ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కోట బొమ్మాళి, సంతబొ మ్మాళి, సారవకోట, టెక్కలి, నందిగాం, మండలాల బ్యాంక్ మేనేజర్లు, డీఆర్డీఏ ఏ.పీ.ఎంలు, సీ.సీ.లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ స్వ యం సహాయక సంఘ సభ్యురాలు 'ఎంటర్ప్రెన్ యు వర్' కావాలని దీనికి అవ సరమైన సహాయ సహకారాలు ప్రభుత్వంతో పాటు, బ్యాంకులు అంది స్తాయని ఆయన తెలిపారు. అలాగే పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎంపి పి. శ్రీనివాసరావు, బ్యాంకు లింకేజీ డీపీఎం నాగ రత్నం, శ్రీనివాసరావు, ఉమారాణి ఐదు మండలాల సీసీలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీకి అందరూ సహకరించాలి : మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-పలాస: ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీకి పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేర కు.. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పథకం.. కింద పట్ట ణాలు, కార్యాలయాలను శుభ్రపరిచే పథకంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్ర మాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఈ సం దర్భంగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లా డుతూ ప్రభుత్వము వారి ఆదేశాల ప్రకారము ప్రతి మూడవ శనివారము పట్టణాలతో పాటు కార్యా లయాలను కూడా పరిశుభ్రంగా ఉంచే పనిలో భాగంగా పురపాలక సంఘంలోని అన్ని సచివాల యాలను, మున్సిపల్ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచి పౌరులకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు యొక్క పనితనాన్ని కొనియాడారు. ప్రతిరోజు ఉదయం వార్డులలో తిరుగుతూ పారిశుధ్య సమస్యలను మరియు పట్టణ అభివృద్ధికి సహకరించే వివిధ అడ్డంకులను తొలగించే పనిలో నిమగ్నమై విధులు నిర్వహిస్తున్న కమిషనర్ నడిపేన రామారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

13కిలోల గంజాయితో ఇద్దరి అరెస్టు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణం పోలీసులు శుక్రవారం స్థానిక రైలు నిలయం వద్ద జరిపిన తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులతో పాటు ఒక మైనర్ 13 కిలలో గంజాయితో పట్టుబడ్డారు. వారు గంజాయి తరలించడానికి ఉపయోగించిన బైక్, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, పట్టణ ఎస్సై ముకుందరావుతో కలిసి వెల్లడించిన వివరాల మేరకు ముంబాయ్‌కు చెందిన అజయ్ చౌరాసి యాకు కావల్సిన గంజాయి కోసం త్రిలోక్ నాథూరామ్‌కు సంప్రదించగా, అతను ఒఢిశా ఖర్టింగి గ్రామా నికి చెందిన సునీల్ పాయిక, అతని స్నేహితుడు మహన్ నాయక్‌లతో గంజాయి కొనుగోలు చేయాలని కోరగా వారు అదే గ్రామానికి చెందిన గంజాయి వ్యాపారి అనంత బిరో వద్ద 13కిలోల గంజాయిని కొనుగోలు చేసి బైక్ పై ఇచ్ఛాపురం చేరుకుని ఇక్కడి నుంచి రైలు ప్రయాణానికి సిద్ధ మవ్వగా పోలీసులు వారిని అదుపులోనికి తీసుకున్నారు.

సమ్మె ఉధృతానికి సిద్ధం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పారిశుధ్య కార్మికుల అపరిష్కృత సమ స్యలపై ప్రభుత్వం తక్షణం దృష్టి సారిం చాలని ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ ,ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు రమేష్ పట్నాయిక్ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతు పాత బస్టాండ్ మీదు గా మార్కెట్ జంక్షన్, దాసన్నపేట, రథం వీది, ఆసుపత్రి రోడ్డుల మీదుగా బస్టాండ్ వద్దకు చేరుకుని మానవహారం నిర్వహిం చారు.

స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం ప్రతి ఒక్కరిదీ కావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పిఎస్ఎన్ఎం స్కూల్ పరిసరాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్ వన్ గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరి రక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరి రక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతోపాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అనంతరం స్వచ్ఛందర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నగర్ కార్పొరేషన్ కమిషనర్, హెల్త్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, టిడిపి నగర అధ్యక్ష బృందం, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీ పాలు, గుడ్డు హామ్ ఫట్

- రికార్డుల్లో ఏం వస్తున్నాయో అధికారులకు తెలుసు
- ఎవరెవరికేం ఇవ్వాలో మాకు తెలుసు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: అనగనగా ఓగోనుపాడు గ్రామం, అక్కడో అంగన్వాడీ కేంద్రం, పిల్లలు ఎక్కడ అంటే వెకిలి చూపులు...! ఇది గోనుపాడు అంగన్వాడీ పరిస్థితి. అంగన్వాడీ కార్యకర్త కేవలం పిల్లలకు పాఠాలు చెప్పటం వరకే, పిల్లల బాగోగులు ఆయమ్మే చూసుకోవాలి. ఆయమ్మ కార్యాలయానికి మాపు పెడుతున్నారు. పిల్లలు ప్లేట్లు కడగటానికి అవస్థలు పడుతున్నారు. కేర్ టేకర్ గా పూర్తి బాధ్యత తీసుకోవలిసిన కార్యకర్త పట్టించుకోక పోవటం బాధ్యత రాహిత్యానికి ఉదాహరణ. నేడు మండలంలో అంగన్వాడీ కి పిల్లల్ని పంపించాలనంటే తల్లితండ్రులు భయపడుతున్నారు. ఎందుకంటే ప్రభుత్వం నుండి వచ్చిన పౌష్టిక ఆహారం కార్యకర్తలు, సప్లయర్స్ చేతుల్లో పౌష్టికతను కోల్పోవడం మొదటి కారణం అయితే, కొందరి కార్యకర్తల బాధ్యతరహిత్యం రెండో కారణం. కొన్ని అంగన్వాడీలకు కుళ్ళిన, పగిలిన గుడ్లు వస్తున్నాయి. మరి కొన్ని అంగన్వాడీలు కార్యకర్తలు కేర్ తీసుకోక పోవటంతో తల్లితండ్రులు పిల్లల్ని అంగన్వాడీ కి పంపించటం లేదు. కొందరి కార్యకర్తల బాధ్యతా రాహిత్యం పిల్లలకి తప్పనిసరిగా అందించవలసిన పౌష్టిక ఆహారానికి దూరం చేస్తున్నాయి. ఇక గోనుపాడు విషయానికోస్తే పూర్తిగా విభిన్నం. ఎవరైనా సమస్య గూర్చి అడిగితే మీకెందుకు...? అంటు ఎదురుప్రశ్నలు. పిల్లలు ఏంటి ఇద్దరే వున్నారు...? రికార్డులో వున్నారు, ప్రస్తుతం అందుబాటులో లేరు. రికార్డులు చూపించగలరా..? చూపించం. ఎందుకంటే మా కెవ్వరు ఇంతవరకు రికార్డులు అడగ లేదు... మేము ఏమి చెప్తే అదే రాసుకుంటారు.మీకెందుకురికార్డుల వివరాలు..? బహుశా ఆర్. టీ. ఐ 2005 చట్టం పరిదిలో వీరు ఉండరేమో...! వీరికి సమాచార చట్టం 2005 సెక్షన్ - 6లో సబ్ సెక్షన్ లు క్లాజ్‌లు వర్తించవేమో...! ఇది గోను పాడు అంగన్వాడీ పరిస్థితి.

అంగన్వాడీ పరిశీలకులు అమ్మనమ్మ వివరణ:
ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్.టీ.ఐ. పరిధిలో ఉంటాయి. ప్రతి భారతీ యునికి సమాచారం తెలుసుకొనే స్వేచ్ఛ వుంది. గోనుపాడు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తా, పిఒ.తో మాట్లాడి పూర్తి వివరణ ఇస్తా.

చంద్రబాబు ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీయాలి

వైసీపీ జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు: ఎన్నికల్లో నమ్మించి మోసం చేసిన చంద్ర బాబు పై తిరగబడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఇప్ప టికే గ్రామాల్లో కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. శనివారం నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం అలుదు వివిఆర్ కళ్యాణమండపంలో శనివారం జరిగిన బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతిసారి మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి చంద్రబాబు ఎన్ని అబద్ధపు హామీలైన ఇస్తాడని, అధికారంలోకి వ చ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేస్తాడని విష యం ప్రజలకి పదేపదే చెబుతున్నా అత్యాశకు పోయి ప్రజలు చంద్ర బాబును గెలిపించారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడో చేశామని బొంకులు మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియ చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎప్పుడు ఇస్తారని కూటమి నాయకులను నిలదీయాలని ఆయన కార్యకర్తలకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ డి ఎల్ డి ఏ అధ్యక్షులు నక్క తులసీదా స్, జిల్లా కార్యదర్శి యాల శ్యామ సుందర రావు, జలుమూరు మండల మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, మండల ఉప అధ్యక్షులు బొంగు కొండయ్య, అప్పన్న, పల్లి కృష్ణారావు, ఎడ్ల రంగారావు, బాడన కృష్ణారావు, గెల్లంకి వెంకటరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుబెల్లి వెంకట రమణి, మండల మహిళా అధ్యక్షురాలు సాధు సుజాతమ్మ తోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు మండల కార్య వర్గ సభ్యులు, అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మాయం

విశాలాంధ్ర-మందస: మండలం కమలాపురం , సమీప పొలాల్లో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు బొంగి వెంకయ్య, బొంగి సీతారాం, భావన సాంబ మూర్తి, సీపాన నారాయణ, కొండియా నారాయణస్వామిలు శనివారం పొలాలకు వెళ్లి చూసే సరికి విద్యుత్తు కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను. గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి దాని లోపల ఉన్న రాగి ,విలువైన సామాగ్రిని దోచుకున్నారు. రైతులు సమాచారం మేరకు ఘటన స్థలానికి విద్యుత్ శాఖ ఏ.ఈ ఎల్.యోగేశ్వరరావు వెళ్లి పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ లు దుండగులను శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు .విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణం ట్రాన్స్ ఫార్మర్ ను తిరిగి ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని సకాలంలో వర్షం పడటం లేని కారణంగా రైతుల చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి దొంగతనాలు జరగకుండా రక్షణ కల్పించాలని వారు కోరారు.

పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణంలో గల వార్డుల్లో మౌలిక వస తుల కల్పనకు ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమ దాలవలస మున్సిపాలిటీ ఐ.జే నాయుడు కాలనీ, మోనింగి వారి వీధి సుమారు రూ . 67 లక్షల రూపా యలతో ప్రధాన రహదారుల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వార్డుల్లో విడతల వారీగా రహదారుల నిర్మా ణం పూర్తి చేస్తామన్నారు. . రోడ్ల నిర్మాణాలు, మురుగు కాలువల నిర్మాణాల కోసం ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలియ జేశారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా అవగాహన ర్యాలీని చేశారు. పరిస రాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్య వంతంగా జీవించడానికి ఆస్కారం కలుగుతుంద న్నారు. పరిసరాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ తమ్మినేని రవి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళి, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి సీని యర్ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు,కూన రాము, పాతిన రమణమూర్తి, కూన ఆంజనేయులు, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, నాగళ్ళ మురళీధర్, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొ న్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి రైతు దిగులు

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరు మండలం రావిపాడు పంచాయతి దశమంతపురం గ్రామానికి చెందిన జుత్తు వెంకట్రావుకు చెందిన గేదె శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుతో మరణించింది. టెక్కలిపాడు ప్రాంతంలో మేత కోసం తీసుకువెళ్లగా ఆకస్మికంగా వర్షం కురవడంతో ఉరుములు గర్జనలు ఏర్పడడం అదే స్థలంలో పిడుగు పడటంతో గేదే అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు వెంకటరావు తెలిపారు. సుమారు రూ.50వేలు నుండి రూ.60 వేలు విలువ ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర-కవిటి: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు వందశాతం హాజరయ్యే విధంగా కృషి చేయాలని ఎంఈవో ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు శనివారం బొరివంక క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల కరదీపికను అనుసరించి బోధించాలని, పరీక్షల విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ క్యాక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ ఎస్.రామకృష్ణ, ఉపాధ్యాయులు, సీఆర్పీ తులసి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో ఆమదాలవలస వాసి మృతి

విశాలాంధ్ర-ఆమదాలవలస: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పైన లారీ కారు ఢీకొన డంతో అక్కడి కక్కడే ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఆముదాలవలస మండలం పరిధి వెదుళ్ళవలస గ్రామానికి చెందిన దాసరి భాస్కరరావు ఉరఫ్ బాలు గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు స్వగ్రామంలో శనివారం గ్రామస్తులు సన్నిహితులు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణంలోని పలువురు సన్నిహితులు ఈయన మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ చౌదరి వైకుంఠరావు మృతి

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండల సీనియర్ జర్నలిస్టు చౌదరి వైకుంఠరావు 67 శుక్రవారం రాత్రి శ్రీకాకుళం ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించారు. శనివారం స్వగ్రామం గొర్రెబందలో అంత్యక్రియలు జరిగాయి. మండలాలకు ముందు సారవకోట సమితి ఆంధ్రభూమి విలేకరిగా అనంతరం మండలాల ఏర్పాటు నుండి ఆంధ్రభూమి ఆగిపోయినంత వరకు 35 సంవత్సరాల కాలం ఒకే కంపెనీలో పని చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఆయన మరణంపై మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సంతాపం తెలిపారు. వైకుంఠరావుకు భార్య, ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఇద్దరమ్మాయిలకు వివాహం జరిగింది. అలాగే నియోజకవర్గ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఓల్డేజ్ సంక్షేమ సంఘ జర్నలిస్టుల అధ్యక్షులు కర్రీ శంకర్ రెడ్డి సంఘ సభ్యులు సంతాపం తెలిపారు.

5 టన్నుల పశు మాంసం పట్టివేత

విశాలాంధ్ర-మందస: మండలం భిన్నల మదనాపురం జాతీయ రహదారి వద్ద వాహనాలు తనిఖీలలో భాగంగా శనివారం ఐదు టన్నుల పశు మాంసాన్ని పట్టుకున్నట్టు మందస ఎస్సై కే కృష్ణ ప్రసాద్ విలేకరులకు తెలిపారు. ఒడిశా రాష్ట్రం నుంచి విశాఖపట్నం వెళ్తున్న వాహనంలో ఈ మాంసం ఉందని ఆయన తెలిపారు. వాహనం నడుపుతున్న డ్రైవర్ వెంకన్న రాజమండ్రి కి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు

నల్లబొడ్లూరు గ్రామంలో పల్లెనిద్ర

విశాలాంధ్ర-మందస: మండలం నల్లబొడ్లూరు గ్రామంలో మందస ఎస్ఐ కె. కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. గ్రామస్తు లను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరిం చుకోవాల న్నారు. సమస్యలుంటే తమను ఆశ్రయించాలన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సోంపేట: అగ్నిప్రమాదాలతో పాటు ఇతరత్రా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఎదుర్కోవాలని సోంపేట అగ్నిమాపక అధికారి ఆర్.సూర్యారావు పేర్కొన్నారు. పట్టణంలోని సంస్కారభారతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శనివారం ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుండె పోటులు అధికంగా వస్తున్న తరుణంలో సిఆర్‌పి చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.